# రాధికా కృష్ణా…

**కవి : జయదేవుడు**

As the meaning of this song - which I found was in English, to let and make my friends - mainly 'Mahesh' to feel the joy of listening to this song to its peak, I translated it to Telugu. I don't know whether I perfected this translation to its original intended idea of describing Radhika's agony (may be I know that I did not), but I felt its enough to make them understand her grieving mind.

**- Vathsav**

ఈ పాటకి ముందు ఒక శ్లోకం ఉంటుంది.

శ్లో. అవనోవిపినయతే ప్రియ సఖీమలాపి జలాయతే
తాపోపి శ్వసితేన ద్వదహన జ్వాలాకలాపయతే
తేపి త్వద్విరహేన హంత హరిణీరుపయతే హ కదం
కందర్పోపి యమాయతే విరచయ శార్దూల విక్రీదితం

అర్థం : రాధిక పరిస్టితి ఎలా ఉందంటే, తను ఒక అడవిలో చిక్కుకున్నట్టుగా ఉంది. రాధిక, తన బంధాలన్నిటినీ వలలా భావిస్తోంది. తన బాధ, అడవిని దహిస్తోన్న బడబాగ్నిలా ఉంది. తను ఆ అడవిలో ఒక ఒంటరి లేడిలా తిరుగుతోంది. మన్మధుడు పులిలా మారి తనని వేటాడుతున్నాడు. కృష్ణా, ఇలాంటి పరిస్థితిలో తను ఎలా ఉండగలదని అనుకుంటున్నావ్?

గీతం :

రాధికా కృష్ణా… తవ విరహే కేశవా…
(ఓ కృష్ణా! రాధిక నీ వలపు కోసం విరహంతో తపిస్తోంది.)

స్తన వినిహితమపి హారముదారం
సా మనుతే కృశ తనురివ భారం
సరసమశృణమపి మలయజపంకం
పశ్యతివిషమివ వపుషితశంకం

(కృష్ణా! రాధిక సున్నితమైన శరీరం ఎంతలా కృశించిపోయిందంటే, తన స్తనాలమీద ప్రకాశిస్తున్న హారాలన్నీ తనకి ఎంతో భారంగా ఉన్నాయి. మృదువుగా, చల్లగా ఉండే గంధం కూడా, తనకి విషంలా కనిపిస్తోంది. దాన్ని శరీరానికి పూసుకోవాలంటే భయపడుతోంది.)

శ్వశిత పవన మనుపమ పరిణాహం
మదనదహనమివ వహతిసదాహం

దిశిదిశికిరతి సజలకణజాలం
నయన నళినమివ విగళిత నాళం

(కృష్ణా! రాధిక ఊపిరి మన్మధజ్వాలలా ఎంతో వేడిగా ఉంది. తన కమలాక్షములు కన్నీటితో నిండి ఉన్నాయి. అన్ని వైపులా నీకోసం తన చూపులతో గాలిస్తోంది. తన కన్నులు, కాండం నుండి విడివడిన కమలాల్లా ఉన్నాయి.)

నయన విషయమపి కిసలయ తల్పం
కలయతి విహిత హుతాశన కల్పం
త్యజతి న పాణి తలేన కపోలం
బాల శశినమివ సాయమలోలం

(కృష్ణా! రాధిక, తన మెత్తని పట్టు పరుపులని కూడా అగ్నికుండంలా భావిస్తోంది. చంద్రబింబంలా ప్రకాశిస్తున్న తన చెంపలని, తన అరచేతులపై ఆన్చి నిశ్శబ్దంగా కూర్చుని ఉంది. )

హరిరితి హరిరితి జపతి సకామం
విరహ విహిత మరణేన నికామం
శ్రీ జయదేవ భణితమితి గీతం
సుఖయతి కేశవ పదముపనీతం

(కృష్ణా! రాధిక, హరీ, ఓ హరీ అంటూ నీకోసం ప్రార్ధిస్తోంది.

జయదేవ కవి (రాసినాయన), ఈ గీతాన్ని కృష్ణుడి పాదపద్మాలకి సమర్పిస్తున్నాడు. దీన్ని పాడేవారూ, వినేవారూ అత్యుత్తమ ఆనందాన్ని పొందుదురు గాక.)